రంజాన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో గంగా జమునా తహజీబ్‌కు రంజాన్ పర్వదినం ప్రతీక అని ముఖ్యమంత్రి కెసిఆర్ పేర్కొన్నారు. పండుగ సందర్భంగా ఆయన ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి, ప్రేమ, దయా, సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొంటూ ఆయన శుభాకాంక్షల సందేశాన్ని విడుదల చేశారు.

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ముస్లింలకు గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్ శుభాకాంక్షలు తెలిపారు. స్వీయ క్రమశిక్షణకు, విశ్వమానవ సోదరతత్వానికి ఈ పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. కోవిడ్ నేపథ్యంలో ముస్లింలందరూ విధిగా కరోనా నిబంధనలను పాటిస్తూ పండుగను జరుపుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

వ్యాక్సినేషన్‌లో మనమే ముందు : కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కరోనా టీకాల విషయంలో తెలంగాణ రాష్ట్రం జాతీయ సగటుకన్నా ముందు వరసలో ఉందని పరిశ్రమల శాఖ మంత్రి కె.తారక రామారావు అన్నారు. అయితే ఈ ప్రక్రియను మరింత ముందుకు తీసుకెళ్లటానికి వ్యాక్సిన్ సరఫరా అనేది ఒక అడ్డంకిగా మారిందని చెప్పారు. అందువల్ల వ్యాక్సినేషన్... మనకో సవాల్‌గా మారిందని ఆయన తెలిపారు. కోవిడ్‌కు సంబంధించిన పలు అంశాలపై 'ఆస్క్ కెటిఆర్...' పేరిట గురువారం నిర్వహించిన కార్యక్రమానికి... కెటిఆర్ ట్విటర్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. రాష్ట్రంలో 45 ఏండ్లకు పైబడిన వారు సుమారుగా 92 లక్షల మంది వరకూ ఉన్నారని చెప్పారు. అందులో 45 లక్షలకు పైగా మందికి మొదటి డోస్ వ్యాక్సిన్‌ను ఇచ్చారని తెలిపారు. మరో పది లక్షల మందికిపైగా రెండో డోసు కూడా పూర్తయిందని వివరించారు. మొదటి డోసు తీసుకున్న వారికి రెండో డోసు అందించడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చెప్పారు. వ్యాక్సిన్ సరఫరా అనేది కేంద్రం చేతుల్లో ఉందని గుర్తు చేశారు. రాష్ట్రానికి కావాల్సినన్ని డోసులను పంపటం లేదని తెలిపారు. ఈ కారణం వల్ల రోజుకి 9 లక్షల మందికి వ్యాక్సిన్ వేసే యంత్రాంగం ఉన్నప్పటికీ అందరికీ టీకాలు ఇవ్వలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారత్ బయోటెక్, సీరమ్ ఇనిస్టిట్యూట్, రెడ్డీస్ ల్యాబ్ వారితో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఆగస్టు రెండో వారం నాటికి తగినన్ని డోసులు అందుబాటులోకి వస్తాయన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

పేదలపై కబ్జాదార్ల మూక దాడి

దుండగులు తగలపెట్టిన గుడిసెలను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

- గుడిసెలకు నిప్పంటించి కత్తులు, గొడ్డళ్లతో దౌర్జన్యం
- సిపిఎం పట్టణ కార్యదర్శి శ్రీధర్‌పై హత్యాయత్నం
- వరంగల్ రూరల్ జిల్లా కాకతీయ నగర్‌లో దారుణం
- నిందితులను శిక్షించాలి : సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కొద్ది రోజుల కిందట ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అనుభవించిన కబ్జాదార్లు.. ఆ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేదలపై మూకదాడికి తెగబడ్డారు. ఆక్రమించిన భూమి చేజారిందనే అక్కసుతో 50 మంది కత్తులు, గొడ్డళ్లతో పేదలపై దాడికి దిగి గుడిసెలను తగలబెట్టారు. మహిళలపైనా, చిన్నారులపైనా విరుచుకుబడి రౌడీయిజం చేశారు. అడ్డొచ్చిన సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్‌పై హత్యాయత్నానికి ఒడిగట్టారు. విషయం తెలుసుకొన్న ఎస్‌ఐ నవీన్ కుమార్, సిబ్బంది ఘటనాస్థలికి వచ్చినా దుండగులు దాడి కొనసాగించారు. సిపిఎం నాయకులు శ్రీధర్‌తో పాటు రాచమల్ల జ్యోతి, నాగమణి, కత్తి రజనీ, మద్యబోయిన స్వరూప, మధు, కోళ్ల లక్ష్మీ, పూజారి రజిత, సునిత, కుమారి తదితరులు గాయాలపాలయ్యారు. ఈ దారుణం వరంగల్ రూరల్ జిల్లాలో కాకతీయనగర్‌లో గురువారం తెల్లవారుజామున జరిగింది. ఈ అమానుష పాశవిక చర్యను సిపిఎంతో పాటు సిపిఐ, పలు పార్టీలు, ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాయి. బైరబోయిన వెంకటయ్య, అతడి కొడుకులు, వారి వెంట వచ్చిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాయి.

నిందితులను శిక్షించాలి : వ్యకాస

200 గుడిసెలను కూల్చి కాల్చేయటం, రూపాయల విలువైన ఈ భూమిని ఇటీవల కబ్జాదార్లు రియల్టర్లకు అమ్ముకున్నారు. దాన్ని అడ్డుకుంటూ సిపిఎం ఆధ్వర్యంలో పేదలు ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేశారు. ఈ భూమి పక్కనే బైరబోయిన వెంకటయ్య, అతని కుమారులకు రెండున్నర ఎకరాలు అధికారులు అసైన్డ్ చేశారు. దాంతో ప్రభుత్వ భూమిలో రెండెకరాలు కలుపుకొని ఐదెకరాలు తమదేనంటూ నమ్మబలుకుతూ వివాదం సృష్టించారు. సిపిఎం పోరాటంతో ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు సర్వే చేసి ప్రభుత్వ స్థలం రెండెకరాలు ఉందని నిర్ధారించి హద్దు పాతారు. ఆ భూమిని ఖాళీ చేయాలని అధికారులు హెచ్చరించారు. కాగా, ప్రభుత్వ భూమి రక్షించడంతో పాటు పేదలకు ఇండ్ల స్థలాలు దక్కించుకోవాలనే లక్ష్యంతో సిపిఎం ఆధ్వర్యంలో ఆ ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకున్నారు. ఆక్రమించిన కోట్లాది రూపాయల విలువైన భూమి చేజారిందనే అక్కసుతో పేదలపై కబ్జాదార్లు దాడికి తెగబడ్డారు.

నెక్కొండ రోడ్డులోని కాకతీయ నగర్ సమీపంలోని సర్వే నెంబర్ 601లోని మూడెకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదార్లు ఆక్రమించారు. కోట్ల అడ్డుకోబోయిన 15 మంది మహిళలపై దాడి చేయటం దారుణమని, ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కలెక్టర్‌ను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ప్రసాద్, ఆర్.వెంకట్రాములు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుడిసెలు కూల్చేసిన ప్రాంతంలోనే ఆ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. 5.32 ఎకరాల ప్రభుత్వ భూమిలో రెండు పడకల ఇండ్లు కట్టివ్వాలని రెవెన్యూ శాఖ, వరంగల్ నగర కార్పొరేషన్ నిర్ణయించాయని తెలిపారు. ఎంతకీ ఇండ్లు కట్టివ్వకపోవడంతో పేదలు ఆ భూమిని ఆక్రమించుకొని 200 గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు. ఆ భూమిలోనే తన అసైన్డ్‌మెంట్ భూమి ఉందని స్థానిక రాజకీయ నేత ఒకరు తన అనుచరులతో గుడిసెలను కూల్చివేశారని, అడ్డుకున్న 15 మందిపై విచక్షణా రహితంగా దాడి చేసి కొట్టారని విమర్శించారు. ఈ ఘటనపై కలెక్టర్ తక్షణమే విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బీబీనగర్ ఎయిమ్స్‌ను కోవిడ్ ఆస్పత్రిగా మార్చండి

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి తమ్మినేని లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బీబీనగర్‌లో ఉన్న ఎయిమ్స్‌ను వెంటనే కోవిడ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా వినియోగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డికి గురువారం ఆయన లేఖ రాశారు. బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిని 2019లో నెలకొల్పారని గుర్తు చేశారు. ఇన్‌పేషెంట్లకు వైద్యం ఇవ్వడానికి కావాల్సిన అనుమతులు, అందుకు అవసరమైన సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వం సమకూర్చలేదని పేర్కొన్నారు. కోవిడ్ రెండోదశ విలయతాండవం చేస్తున్న నేపథ్యంలో ఎయిమ్స్‌ను సందర్శించడంతో కోవిడ్ చికిత్సకు కావాల్సిన అన్ని ఏర్పాట్లూ చేస్తారని ప్రజలు ఆశించారని తెలిపారు. కానీ పర్యటనకే పరిమితమయ్యారు తప్ప కరోనా బాధితులకు, ఆస్పత్రికి ఉపయోగపడే ఏ చర్యనూ తీసుకోలేదని పేర్కొన్నారు. కేంద్రస్థాయిలో ముఖ్యమైన శాఖకు సహాయమంత్రిగా, రాష్ట్ర అవసరాలు తెలిసిన వ్యక్తిగా ఉండి ఇంత వరకు కరోనా వైద్యానికి అవసరమైన చర్యలు తీసుకోకపోవడం క్షంతవ్యం కాదని విమర్శించారు.

ఎయిమ్స్‌లో విశాలమైన భవనాలున్నాయని తమ్మినేని తెలిపారు. 180 మందికిపైగా డాక్టర్లు, సిబ్బంది నియామకాలు జరిగాయని పేర్కొన్నారు. సిసిఎంబి ఆక్సిజన్ ప్లాంటు అనుమతిపై సానుకూలంగా ఉందని వివరించారు. పూర్తిస్థాయిలో ఈ ఆస్పత్రిని ఉపయోగించుకోవాలంటే కేంద్ర ప్రభుత్వ అనుమతులు కావాలని రాష్ట్ర, జిల్లా యంత్రాంగం తెలిపిందన్నారు. కేంద్రానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా స్పందించడం లేదని అధికారులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు. కేంద్రం నిర్లక్ష్యం వల్లే కరోనా రెండోదశ ఈ స్థాయిలో విజృంభిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రకటనలు, సందర్శనలకు పరిమితం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

కేంద్రం తీసుకోవాల్సిన చర్యలు

- తక్షణమే బిబినగర్ ఎయిమ్స్‌ను కరోనా వైద్యానికి వినియోగించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అనుమతి ఇవ్వాలి.
- ఆక్సిజన్ ప్లాంటును యుద్ధప్రాతిపదికపై 15 రోజుల్లో పూర్తి చేసేటట్లు అన్ని చర్యలూ తీసుకోవాలి. అప్పటి వరకు ప్రత్యామ్నాయ ఆక్సిజన్ ఏర్పాటు చేయాలి.
- ఎయిమ్స్‌కు కావాల్సిన సౌకర్యాలు తక్షణం ఏర్పాటు చేయాలి.

31వరకు రెండో డోస్ వారికే వ్యాక్సిన్

- గాంధీలో మూడు బ్లాక్ ఫంగస్ కేసులు
- ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వ్యాక్సిన్లకు కొరత ఏర్పడిన నేపథ్యంలో మే 31 వరకు రెండో డోసు వారికే వ్యాక్సిన్ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో విధిలేని పరిస్థితుల్లోనే ప్రభుత్వం లాక్‌డౌన్ విధించిందని ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం అనుమతించిన నాలుగు గంటల్లోనే బయటకు రావాలని సూచించారు. ప్రజలు బయటకు వచ్చిన సమయంలోనూ కోవిడ్ నిబంధనలు పాటించాలన్నారు. నిత్యావసరాల కోసం ఇంటి నుంచి ఒకరు వస్తే సరిపోతుందని.. అందరూ బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు సహకరిస్తేనే లాక్‌డౌన్ ఫలితాలు అందుతాయని అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.

ఆరోగ్య సేవల విషయంలో లాక్‌డౌన్ వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని, కరోనా పరీక్షలు, వ్యాక్సిన్ల కోసం బయటకు వచ్చే వారికి లాక్‌డౌన్ నుంచి మినహాయింపు ఉందని శ్రీనివాసరావు తెలిపారు. తగిన పత్రాలు చూపి పోలీసుల అనుమతి పొందవచ్చన్నారు. ఆస్పత్రుల్లో పడకల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆస్పత్రుల్లో పడకల కొరత లేదని, రాష్ట్రంలో ప్రస్తుతం 5,783 ఆక్సిజన్ పడకలు, 17,267 ఐసియు పడకలు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔషధాలకు ఎలాంటి కొరత లేదని, ప్రైవేటు ఆస్పత్రులు ఆక్సిజన్‌ను సక్రమంగా వినియోగించాలని శ్రీనివాసరావు సూచించారు. ఆక్సిజన్, రెమ్‌డెసివిర్ గురించి స్టేట్ టాస్క్‌ఫోర్సు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని, ఆక్సిజన్ మానిటరింగ్ టీమ్స్‌ను ఇప్పటికే ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. కోవిషీల్డ్ వ్యాక్సిన్ అయితే ఆరు నుంచి 8 వారాల్లోపు, కోవాగ్జిన్ అయితే 4 నుంచి 6 వారాల్లోపు రెండో డోసు తీసుకోవచ్చని శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా 15 లక్షల మంది రెండో డోసు తీసుకోవాల్సి ఉందని,

మే 31 వరకు వీరందరికీ పూర్తి చేసి, మిగతావారికి దశలవారీగా ఇస్తామని అన్నారు.

ఆస్పత్రుల్లో ఎక్కడా ఆక్సిజన్ కొరత లేదని, ట్యాంకులో ఆక్సిజన్ తగ్గుతున్నప్పుడే సంస్థలకు మెసేజ్ వెళ్తుందని డిఎంఇ రమేశ్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా బ్లాక్ ఫంగస్ గురించి ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో డిఎంఇ వివరణ ఇచ్చారు. కోవిడ్ సోకిన ప్రతి ఒక్కరికీ బ్లాక్ ఫంగస్ రాదని అన్నారు. గాంధీ ఆస్పత్రిలో కేవలం మూడు మాత్రమే బ్లాక్ ఫంగస్ కేసులు ఉన్నాయని, అవి కూడా ప్రైవేటు నుంచి వచ్చాయని రమేశ్‌రెడ్డి వివరించారు.

4693 మందికి పాజిటివ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో కొత్తగా మరో 4693 కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు హెల్త్ బులిటెన్‌లో గురువారం తెలిపారు. మరో 2474 మంది టెస్టులు చేయించుకుని రిపోర్టుల కోసం ఎదురుచూస్తున్నారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం ఐదున్నర వరకు రాష్ట్రంలో 71,221 టెస్టులు చేశారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల నుంచి 6876 మంది కోలుకుని డిశ్చార్జి అయ్యారు. ప్రస్తుతం రాష్ట్రంలో 56,917 యాక్టివ్ కేసులున్నాయి. కోవిడ్-19తో ఇబ్బందిపడుతూ 33 మంది చనిపోయారు. దీంతో రాష్ట్రంలో మరణాల సంఖ్య 2867కి చేరింది. తాజా కేసులతో కలుపుకుని మొత్తం రాష్ట్రంలో 5,16,404 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. జిల్లాలవారీగా గురువారం నమోదైన కేసులను పరిశీలిస్తే జిహెచ్‌ఎంసి పరిధిలో అత్యధికంగా 734 కేసులు వచ్చాయి. అత్యల్పంగా నిర్మల్ జిల్లాలో 37 మందికి మాత్రమే పాజిటివ్ అని తేలింది. 33 జిల్లాలకుగానూ 19 జిల్లాల్లో వందకుపైగా, అందులో ఐదు జిల్లాల్లో 200కిపైగా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

రెండో రోజు లాక్‌డౌన్ ప్రశాంతం

నిర్మానుష్యంగా నల్గొండ క్లాక్ టవర్ సర్కిల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

లాక్‌డౌన్ రెండో రోజూ పోలీసుల కట్టుదిట్టమైన కఠిన ఆంక్షల నడుమ ప్రశాంతంగా అమలైంది. అయితే, ఉదయం సడలింపు సమయంలో మాత్రం జనం పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చారు. గుంపులు గుంపులుగా చేరారు. కనీసం కరోనా నిబంధనలు పాటించడం లేదు. శుక్రవారం రంజాన్ నేపథ్యంలో దుకాణాలన్నీ కిక్కిరిసి కనిపించాయి. మధ్యాహ్నం రోడ్లన్నీ బోసిపోయాయి. కొన్ని చోట్ల కొందరు అనవసరంగా రోడ్లపైకి రాగా.. పోలీసులు అడ్డుకుని హెచ్చరించి పంపించారు. సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలు పకడ్బందీగా కొనసాగాయి.

హైదరాబాద్‌లో సడలింపు సమయంలో తప్ప.. మిగతా టైమ్‌లో మినహాయింపు ఉన్నవారు కాకుండా ఇతరులు బయటకు రాలేదు. అనవసరంగా బయటకు వచ్చిన కొందరిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొదటిరోజు 106 కొవిడ్ రూల్స్ ఉల్లంఘన కేసులు, రెండో రోజు 96 కేసులు నమోదు చేసినట్లు సీఐ నర్సింహాస్వామి తెలిపారు. చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో గుర్రాలపై తిరుగుతూ లాక్‌డౌన్ పరిస్థితిని పర్యవేక్షించారు. సిటీ మొత్తం ఎక్కడికక్కడ సుమారు 180 పైగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. రంజాన్ మాసం చివరిరోజు కాబట్టి పాతబస్తీలో సడలింపు సమయంలో షాపింగ్ రద్దీ కనిపించింది. మిగతా ప్రాంతాల్లోనూ సడలింపు వేళల్లో మార్కెట్లు, షాపులు, పెట్రోల్ బంకులు సందడిగా కనిపించాయి.

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని చెక్‌పోస్ట్‌ను బుధవారం రాత్రి రామగుండం సీపీ సత్యనారాయణ తనిఖీ చేశారు. అటవీ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో లాక్‌డౌన్‌ను పర్యవేక్షించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ ఇన్‌చార్జి ఎస్పీ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి లాక్‌డౌన్‌ను పర్యవేక్షించారు. ఉదయం నాలుగ్గంటలే పెట్రోల్ పంపులు తెరిచి ఉండటంతో వాహనదారులు బారులు తీరుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పెట్రోల్, డీజిల్ కోసం ఉదయాన్నే బంకులకు పరుగులు తీస్తున్నారు.

సిద్దిపేట బస్ డిపో నుంచి 16 బస్సులు మాత్రమే నడవగా, ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు వివిధ రూట్‌లలో తిరిగాయి. పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ పట్టణంలోని పలు కూడళ్ల వద్ద ఉన్న సిబ్బందితో లాక్‌డౌన్ విధానాలను అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి జిల్లా జోగిపేట పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇండస్ట్రీస్, అగ్రికల్చర్, కన్‌స్ట్రక్షన్ పనులకు మినహాయింపు ఉన్నదని.. ఆయా రంగాల్లో కూలీలు పనులు చేసుకుని లాక్‌డౌన్ సడలింపు సమయంలో వెళ్లి పోవాలని సూచించారు. శుక్రవారం రంజాన్ కావడంతో గురువారం బట్టల దుకాణాలన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి.

నారాయణపేట మండలం జలాల్‌పూర్ చెక్‌పోస్ట్‌ని ఎస్పీ డాక్టర్ చేతన పరిశీలించి పోలీసులకు పలు సూచనలు ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్‌స్టాండ్ దగ్గర లాక్‌డౌన్ అమలు తీరును ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి పరిశీలించారు. దేవరకద్రలో లాక్‌డౌన్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించారు.

నల్లగొండ పట్టణంలో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకూ ప్రజలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చారు. వ్యాపార కేంద్రాలైన ప్రకాశం బజార్, పాతబస్తీ, రామగిరి, హైదరాబాద్ రోడ్లు మొత్తం కిక్కిరిసాయి. ప్రకాశం బజార్, పాతబస్తీలో ట్రాఫిక్ జాం అయింది. అయినా పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ప్రజలు ఎక్కడా కోవిడ్ నిబంధనలు పాటించలేదు. నిత్యావసరాలు, మెడికల్ షాపుల వద్ద వందల మంది ఒకేసారి గుమిగూడారు. కోదాడలోని మసీదు వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కల్గింది. రామాపురం స్టేజీ వద్ద చెక్‌పోస్టును సూర్యాపేట జిల్లా ఎస్పీ భాస్కరన్ పరిశీలించారు. 10 గంటల తర్వాత ఆంధ్ర నుంచి తెలంగాణలోకి అత్యవసర వాహనాలు మినహా ఎవర్నీ అనుమతించలేదు. మిగతా సమయాల్లో ఈ పాస్ ఉంటేనే అనుమతించాలని ఎస్పీ సూచించారు. నకిరేకల్‌లో 10 గంటల తర్వాత కూడా జనం రోడ్లపైకి వచ్చారు.

ఖమ్మం జిల్లా దుమ్ముగూడెంలో బయట తిరుగుతున్న నలుగురిపై సీఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. ఆరుగురు షాపు యజమానులను, నాలుగు ద్విచక్ర వాహనదారులను హెచ్చరించారు. ఖమ్మం పట్టణంలో ఆస్పత్రికి వచ్చి తిరిగి వెళ్లేందుకు వాహనాలు లేక నడుచుకుంటూ ఇంటి బాటపట్టారు.

సిపిఎం నాయకులు వెంకయ్య మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రామాపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు గుడిపూడి వెంకయ్య (85) కరోనాతో బుధవారం రాత్రి మరణించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వెంకయ్య మృతిపట్ల సిపిఎం మండల కమిటీ తీవ్ర సంతాపం తెలిపింది. గ్రామంలో సిపిఎం అభివృద్ధికి వెంకయ్య ఎంతో కృషిచేశారని, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులుగా ఒక దఫా పని చేశారని తెలిపారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుకైన పాత్ర నిర్వహించేవారని తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, ఎంపిపి కంకణాల సౌభాగ్యం, రామాపురం గ్రామ శాఖ కార్యదర్శి గుడిపూడి వెంకటేశ్వర్లు, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు కొమ్మినేని నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ కొండ నాగేశ్వరరావు తదితరులు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Registered Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531021, Andhra Pradesh
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana
Phone: +91 40 6659 4333; Fax: +91 40 6659 4320 | **Email:** secretarial@lauruslabs.com; **Website:** www.lauruslabs.com
Corporate Identity Number: L24239AP2005PLC047518

NOTICE

Further to the 'Notice of Record Date' dated April 29, 2021 by the Company pursuant to the declaration of 3rd Interim Dividend of 0.80 Paise per share of face value of Rs. 2/- each for FY 2020-21 with a 'Record Date' as 'May 12, 2021, it is hereby informed to the shareholders that the Income Tax Act, 1961 (Act), as amended by the Finance Act 2020, mandates that dividends paid or distributed by Company after April 01, 2020 for Rs. 5,000/- in aggregate in a Financial Year or more shall be taxable in the hands of shareholders and the Company is required to deduct tax at source (TDS) from dividend paid to shareholders in accordance with the provisions of the Act.

The prescribed rates of TDS for various categories and the procedure for declarations are as follows:

i) Resident Shareholder:

Particulars	TDS Rate
With PAN	10% or as may be notified by the Government of India
Without/Invalid PAN	20% or as may be notified by the Government of India
Submission of declaration in Form 15G or Form 15H	NIL

For the above purpose, the shareholders are requested to update their PAN with the Company/RTA (in case of shares held in physical mode) and depository participants (in case of shares held in demat mode) to get the benefit of Lower TDS rate and to enable the Company to provide the TDS Certificates to the shareholders.

ii) Non-Resident Shareholder:

TDS Rate @ 20% plus applicable surcharge and Cess (OR) applicable Tax Treaty Rate under the Double Tax Avoidance treaty (DTAA) between India and their country of residence (whichever is lower), subject to the fulfillment of the following requirements:

The Non-resident shareholders are requested to provide the following documents to avail the tax treaty benefits by sending an email to secretarial@lauruslabs.com on or before May 16, 2021:

- Declaration for "No Permanent Establishment" in India;
- Beneficial Ownership Declaration;
- Tax Residency Certificate (TRC) for FY 2021-22;
- Form 10F and
- Copy of Indian PAN (if available).

The above documents shall be e-mailed **on or before May 16, 2021** to secretarial@lauruslabs.com with subject line: **(Unit-Laurus Labs Limited TDS Exemption Documents).**

Further, the shareholders whose email ids for all communications AND / OR Bank Account details for receipt of Dividend amount directly to the Bank Accounts, are not registered with their Depository Participants are hereby requested to register/update their email ids and Bank Account details with their respective Depository Participants.

For **Laurus Labs Limited**
Sd/- **G. Venkateswar Reddy**
Company Secretary

Place: Hyderabad
Date: May 13, 2021

epaper.prajasakti.com